నర్మెటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- కాంగ్రెస్ మోసాలను ప్రజలు నమ్మొద్దు
- హామీలు అమలు చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి కుట్రలు
- ఎన్నికల ప్రచారంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

నర్మెట/తరిగొప్పుల, మే 8: అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా బీఆర్ఎస్‌పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నదని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశంను గెలిపించాలని కోరుతూ బుధవారం నర్మెట, తరిగొప్పుల మండలాల్లో విస్తృత ప్రచారం చేశారు. ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ నియోజకవర్గంలో ఓడిపోయిన వ్యక్తి అధికారిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. ప్రజల ఆశీర్వాదంతో తాను గెలిచానని చెప్పారు. జనగామలో ఉంటూ కార్యకర్తల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటున్నానని వివరించారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి వాటిని నెరవేర్చడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే సాగు, తాగునీటి సమస్య ఏర్పడిందని, కరెంట్ కోతలు పెరిగాయని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో వ్యవసాయం పండుగలా ఉండేదని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలనలో తాను మంజూరు చేసిన నిధులను సద్వినియోగం కాకుండా కాంగ్రెస్ నేతలు అడ్డుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీకి ఓటు వేస్తే కష్టాలు కొనితెచ్చుకున్నట్లేనని పల్లా తెలిపారు. కేసీఆర్ పాలనలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసినందున ప్రజలంతా బీఆర్ఎస్‌ను ఆదరిస్తున్నారని ఆయన వివరించారు. నర్మెటలో జరిగిన ఎన్నికల ప్రచా రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, జడ్పీ కోఅప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గద్దల నర్సింగరావు, పెద్ది రాజిరెడ్డి, ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, ఎంపీటీసీలు ముక్కెర యాదమ్మ, మాజీ సర్పంచ్ ఆమెడపు కమలాకర్ రెడ్డి, రామిని శివరాజ్, నర్ర వెంకటరమణారెడ్డి, నాయకులు నీరేటి సుధాకర్, కంతి రాజలింగం, భూక్య రవి, జాల కిషన్, జయరాంనాయక్, ప్రతాప్, నక్కల రవి, కిరణ్, బబ్బులు, రాజు, చంద్రయ్య, విజయ్‌కుమార్, రమేశ్ పాల్గొన్నారు. తరిగొప్పులలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ జొన్నగోని హరితాసుదర్శన్ గౌడ్, జడ్పీటీసీ ముద్దసాని పద్మజా వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీల సంజీవ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలివేరు లింగం, ఎంపీటీసీలు భూక్యా జూంలాల్ నాయక్, తుపాకల మంగ, నాయకులు బీరెడ్డి జార్జిరెడ్డి, తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్, ఎడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, వంగ రామరాజు, దామెర ప్రభుదాస్, ముక్కెర బుచ్చిరాజ్ యాదవ్, కుర్ర మల్లయ్య, భూక్యా రవి, రాజయ్య, రాజారాం పాల్గొన్నారు.

తరిగొప్పులలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

హుండీ ఆదాయం రూ.4.32 లక్షలు

బచ్చన్నపేట, మే 8 : మండలంలోని కొడవటూరు సిద్ధేశ్వరాలయంలో బుధవారం హుండీల్లోని కానుకలను లెక్కించారు. దేవాదాయ శాఖ పర్యవేక్షణాధికారి సుమతి, ఆలయ ఈవో వంశీ సమక్షంలో లెక్కించగా రూ.4,32,418 సమకూరింది. ఈ కార్యక్రమంలో పూజారి ఓంనమఃశివాయ, అర్చకులు సదాశివుడు, మహాశివుడు, సంగమేశ్వర్, సిబ్బంది చల్లా రాజేందర్‌రెడ్డి, మధు,భానుప్రకాశ్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

10 వరకు పోస్టల్ బ్యాలెట్ గడువు : కలెక్టర్

జనగామ చౌరస్తా, మే 8 : జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే వారికి కేంద్ర ఎన్నికల సంఘం ఈ నెల 10 వరకు పొడిగించినట్లు జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటన చేశారు. ఇప్పటి వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోని వారు గడువులోగా ఓటు వేయాలన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

jobs Apply Now!

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-323227

REAL ESTATE

★మీ ఇంటి ఖాళీ స్థలాలను, వ్యవసాయ భూములను మాకు డెవలప్‌మెంట్‌కు ఇచ్చి మీరు ఆశించినంత పొందండి. వెంటనే సంప్ర:
Cell: 9394326111, 7981174745
NTW-314601

CHANGE OF NAME
★I, KODATI SREEDHAR R/o. 16-5-79, Perukawada, Govt. High School, Warangal Dist-506002. TS. That my Father's Name Changed from K. VENKT KRISHNA to KODATI VENKATA KRISHNA (Late).
NT-327816

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు

- ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే ప్రజల సమస్యలపై కొట్లాడుతరు..
- ఇంటింటా ఎన్నికల ప్రచారంలో శ్రేణులు

బచ్చన్నపేట, మే 8 : తెలంగాణలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు విజయం సాధిస్తేనే అభివృద్ధి ఉంటుందని, ఈ నేపథ్యంలో భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని పార్టీ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దూడల కనకయ్యతో కలిసి బుధవారం ఇటికాలపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కేశిరెడ్డిపల్లి, కొడవటూరు, బచ్చన్నపేట, సాల్వాపూర్, పడమటికేశ్వాపూర్, రామచంద్రాపూర్ గ్రామాల్లో నాయకులు ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, నాయకులు కొండి వెంకట్‌రెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, నరేందర్, శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, తిరుపతిగౌడ్, హరిప్రసాద్, కరికె కరుణాకర్, కనకయ్య, తిరుపతి, అంబదాసు, షబ్బీర్, ఉపేందర్‌రెడ్డి, దస్తగిరి, జావీద్, రాములు పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



పెంబర్తిలో ప్రచారం చేస్తున్న నాయకులు

జనగామ రూరల్‌లో..

జనగామ రూరల్: ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఐదు నెలల్లో హామీలను నెరవేర్చకపోగా, మళ్లీ ప్రజలను మోసగించేందుకు యత్నిస్తున్నదని జనగామ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం తెలిపారు. కాంగ్రెస్ పాలనలో సాగు, తాగునీటి సమస్య ఏర్పడి రైతులు నానా కష్టాలుపడుతున్నారని విమర్శించారు. బుధవారం మండలంలోని పెంబర్తితో పాటు పలు గ్రామాల్లో భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశంను గెలిపించాలని కోరుతూ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి ప్రచారం చేశారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ, అభివృద్ధి పథకాలు పెద్ద ఎత్తున అమలయ్యాయని సిద్ధిలింగం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మూల రవి గౌడ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు చినబోయిన రేఖ రాజు, బీఆర్ఎస్ యూత్ జిల్లా నాయకుడు పాశం రాజిరెడ్డి, గ్రామ అధ్యక్షుడు చినబోయిన నర్సయ్య, నాయకులు కొండబోయిన రాజు యాదవ్, గుజ్జుల సంపత్, బండ రాములు, మాచర్లోజు బాలకృష్ణ, రజాక్, బషీర్, ఆకుల శ్రవణ్, కంతిరి ప్రేమ్‌సాగర్, సంకటి ఎల్లయ్య, బండ వెంకటేశం, గోనెల సంపత్, ఆత్మకూరి శ్రీను, హరీశ్, మల్లేశం పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : ఆరు గ్యారెంటీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను నెరవేర్చకపోగా పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి లబ్ధి పొందేందుకు కుట్రలకు పాల్పడుతున్నదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేశ్‌యాదవ్ అన్నారు. మండలంలోని పడమటిగూడెంలో పార్టీ శ్రేణులతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శాగ నాగరాజు, నాయకులు శివరాత్రి రాజు, గౌస్, జోగు శ్రీకాంత్, సుధీర్, కనకయ్య, అంజనేయులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని తిమ్మాపూర్, జఫర్‌గఢ్, కూనూరు, సాగరం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ శాఖల అధ్యక్షులు వేల్పుల యాదగిరి, అశోక్, బోరగాని రాజు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అన్నివర్గాల ప్రజలు సమస్యలతో సతమమవుతున్నారని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. వరంగల్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంతో పాటు బమ్మెర, గూడూరు, అయ్యంగారి పల్లిలో నాయకులు ప్రచారం చేశారు. కాంగ్రెస్‌ను ఓడించి బీఆర్ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ సర్పంచ్ యాకాంతారావు, నాయకులు సోమేశ్వర్‌రావు, కర్ణాకర్‌రెడ్డి, బండి కొండయ్య, కృష్ణ, పాల్గొన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా వరంగల్ నుంచి పోటీ చేస్తున్న మారెపల్లి సుధీర్‌కుమార్‌కు మద్దతుగా బుధవారం మండలంలోని నర్సింగాపురంలో యువత ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ సోషల్‌మీడియా కో-ఆర్డినేటర్, మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీశ్ నేతృత్వంలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కప్పల శ్రీనివాస్, యూత్ నాయకులు ముత్యం మధు, పనస యాకేశ్, నాయకులు కప్పల రాజాలు, దండెంపల్లి సోమయ్య, చిత్తలూరి శ్రీకాంత్, గుర్రం అనిల్ పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : హామీలతో అరచేతిలో వైకుంఠం చూపి, కేసీఆర్ పాలనలో అమలులో ఉన్న సంక్షేమ పథకాలను అందించని కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికలలో గుణపాఠం చెప్పాలని ఓటర్లను బీఆర్ఎస్ శ్రేణులు కోరారు. బుధవారం మండలంలోని మీదికొండలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పొన్న రంజిత్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వరంగల్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టితో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు గొడుగు సంజీవ, జోగు ధామస్, జోగు రాజు, కిష్టయ్య, రామచంద్రం, వీరసోమయ్య, శివ, శాగ రమేశ్ పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు : వరంగల్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్ విజయం ఖాయమని పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎడవెల్లి కృష్ణారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జిలు జనగామ యాదగిరి, కేశిరెడ్డి రాకేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని మల్కాపూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్‌ను ఓడించాలని కోరారు. కారు గుర్తుకు ఓటేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు వెన్నం మాధవ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బబ్బుల వంశీ, తిరుపతిరెడ్డి, మంతెన రాజు, అలుగు అశోక్, రవియాదవ్, రాజ్‌భూపతి, సతీశ్, రాములు పాల్గొన్నారు.

తిమ్మాపూర్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు

మీదికొండలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



పాలకుర్తిలో ప్రచారం చేస్తున్న నాయకులు

పడమటిగూడెంలో ప్రచారం చేస్తున్న రమేశ్‌యాదవ్

అకాల వర్షాలతో మామిడి తోటలకు భారీ నష్టం

- జిల్లాలో 2,525 ఎకరాల్లో మామిడి, 279 ఎకరాల్లో దెబ్బతిన్న వరి
- వ్యవసాయ అధికారుల సర్వే

జనగామ, మే 8 (నమస్తే తెలంగాణ) : ఈదురు గాలులతో కూడిన అకాల వర్షాలకు జిల్లాలో ఈసారి మామిడి రైతుకు తీవ్ర నష్టం వాటిల్లింది. గత నెల 19న, ఈనెల 5, 7తేదీల్లో కురిసిన వర్షాలతో ఆరు మండలాల్లోని 33 గ్రామాల్లో మొత్తం 980 మంది రైతులకు చెందిన 2,818 ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నాయి. దీనికి సంబంధించిన ప్రాథమిక నివేదికను సిద్ధం చేసినట్లు జిల్లా వ్యవసాయశాఖ అధికారి వినోద్ కుమార్ తెలిపారు. ఇందులో ప్రధానంగా 851 మంది రైతులకు చెందిన 2,525 ఎకరాల మామిడి తోటల్లో కాయలు నేలరాలాయి. ఆరు ఎకరాల్లో కూరగాయ పంటలు, 13 ఎకరాల్లో మక్కజొన్న, 279 ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నట్లు ఆయన వెల్లడించారు.

దెబ్బతిన్నమామిడి తోటల పరిశీలన

జనగామ రూరల్/బచ్చన్నపేట : అకాల వర్షాలతో జనగామ మండలంలో దెబ్బతిన్న పండ్ల తోటలను జిల్లా హార్టికల్చర్ అధికారి కేఆర్ లత బుధవారం పరిశీలించారు. పెద్దరాంచర్లలో బాధిత రైతుల వివరాలను ఆమె నమోదు చేసుకున్నారు. లత మాట్లాడుతూ జిల్లాలో సుమారు రెండు వేల ఎకరాల్లో పండ్ల తోటలు దెబ్బతిన్నాయని తెలిపారు. దీనిపై ప్రభుత్వానికి నివేదిక పంపి పరిహారం అందేలా చూస్తామని వివరించారు. మరోవైపు రైతుబంధు సమితి మండల మాజీ కోఆర్డినేటర్ బూరెడ్డి ప్రమోద్ రెడ్డి పండ్ల తోటలను పరిశీలించి బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఏళ్ల సంతోష్‌రెడ్డి, పొన్నాల ప్రభాకర్ రెడ్డి, పుల్లె రఘుపతి, నర్ర సిద్ధారెడ్డి, గిరిధర్ రెడ్డి, నిమ్మల స్వామి, ఎడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. బచ్చన్నపేట మండలం బండనాగారం, తమ్మడపల్లిలోని మామిడి తోటలను ఉద్యానవనశాఖాదికారి లత పరిశీలించారు. మరోవైపు దెబ్బతిన్న వరి పంటల వివరాలను రైతులు అందించాలని ఆమె కోరారు. ఆమె వెంట ఏఈవో జగదీశ్ , మాజీ సర్పంచ్‌లు కవితారాజ నర్సు, శ్రీలతాశ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

తమ్మడపల్లిలో రాలిన మామిడి కాయలతో రైతు

పెద్దరాంచర్లలో మామిడితోటను పరిశీలిస్తున్న లత

నేడు ఎమ్మెల్యే రాజయ్య ప్రచారం

రఘునాథపల్లి, మే 8: స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య గురువారం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేశ్‌యాదవ్, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్ తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొనాలని వారు కోరారు.

బమ్మెరలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

'బీజేపీకి ఓటేస్తే రిజర్వేషన్లు ఉండవు'

పాలకుర్తి రూరల్, మే 8: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటేస్తే రాజ్యాంగాన్ని మార్చే ప్రమాదం ఉందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బమ్మెర, రాఘవపురం, కిష్టపురం తండాలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలో 10 ఏళ్లుగా బీజేపీ అధికారంలో ఉన్నా పేదలకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను తొలగిస్తారని ఆమె చెప్పారు. కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, నాయకులు గిరగాని కుమారస్వామి, ఎర్రబెల్లి రాఘవరావు, చిలువేరు కృష్ణమూర్తి, జలగం కుమార్, ఆదినారాయణ, బత్తిని సురేశ్, మాడరాజు యాకయ్య, బోడ మహేందర్, రాగం రాజు, సోమ శ్రీనివాస్, గాదెపాక భాస్కర్ పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, మే 8 : ఓటు హక్కును ప్రతిఒక్కరూ విధిగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో స్వీప్ నోడల్ అధికారి వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. షేక్‌రిజ్వాన్ బాషా మాట్లాడుతూ ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడానికి స్వీప్ కార్యక్రమాలు విస్తృతం చేయాలన్నారు. ఈ నెల 13న ఓటు హక్కు కలిగిన ప్రతిఒక్కరూ సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేయాలని ఆయన కోరారు. స్మార్ట్ ఫోన్ కలిగిన వారు ఓటరు హెల్ప్ లైన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని తమ పోలింగ్ కేంద్రంతో పాటు ఓటు హక్కు పత్రం వివరాలను పొందొచ్చని సూచించారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తు చేశారు. ఈ నెల 10న గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ఓటరు అవగాహన ర్యాలీలు నిర్వహించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారి పింకేశ్ కుమార్, జడ్పీ సీఈవో అనిల్ కుమార్, డీఆర్డీవో మొగులప్ప, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న షేక్ రిజ్వాన్ బాషా

నర్మెటలో బంజారాల ఆత్మీయ సమ్మేళనం

నర్మెట, మే 8: మండల కేంద్రంలోని వినాయక గార్డెన్‌లో బీజేపీ ఆధ్వర్యంలో బంజార ఆత్మీయ సమ్మేళనాన్ని బుధవారం నిర్వహించారు. ధరావత్ రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి హరిగౌడ్, బేజాడి బీరప్ప మాట్లాడుతూ బంజారాలకు బీజేపీ గుర్తింపు ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధిని విస్మరించిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ మాజీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి ధరావత్ శ్రీనివాస్, జిల్లా నాయకులు శాతెల్లి రాజు, వినోద్, మెతుకు సిద్ధులు, కొమురెల్లి, కిరణ్‌కుమార్, నారాయణరెడ్డి, శ్రీనివాస్, ప్రభాకర్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి : ఆర్డీవో

స్టేషన్ ఘన్‌పూర్, మే 8 : ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాల్లో సిబ్బందికి, ఓటర్లకు మౌలిక వసతులు కల్పించాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీవో డీఎస్ వెంకన్న పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బుధవారం ఆయన పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. పోలింగ్ సిబ్బందికి, ఓటర్లకు మౌలిక వసతులు కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో టెంట్లు వేయాలని, క్యూలైన్లో ఉన్న ఓటర్లకు నీడతోపాటు తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ డీ వెంకటేశ్వర్లు, నియోజకవర్గంలోని ఎంపీడీవోలు, డిప్యూటీ తహసీల్దార్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వడదెబ్బతో వ్యక్తి మృతి

రాజు(ఫైల్)

పాలకుర్తి రూరల్, మే 8: వడదెబ్బకు గురై అస్వస్థతతో ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని దర్దేపల్లిలో మంగళవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గిద్దెల రాజు(36) రోజువారీలాగే మంగళవారం కూలి పనులకు వెళ్లి వడదెబ్బకు గురయ్యాడు. అస్వస్థతకు గురవడంతో బాధితుడిని దవాఖానకు తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడికి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు.

'టెట్'పై విద్యాశాఖ కమిషనర్ నిర్లక్ష్యం

- ఎన్సీటీఈ వివరణను వెల్లడించనందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రంజిత్ కుమార్

జనగామ, మే 8 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతుల సంక్షోభానికి కారణమైన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) వివాదం పరిష్కారంలో విద్యాశాఖ కమిషనర్ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రంజిత్‌కుమార్ పేర్కొన్నారు. కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్‌రావు అధ్యక్షతన జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానోపాధ్యాయుల పదోన్నతులకు టెట్ అవసరం లేదని పేర్కొంటూ ఏప్రిల్ 8న ఎన్సీటీఈ పంపిన వివరణ లేఖను వెల్లడించకుండా అందరూ టెట్‌కు దరఖాస్తు చేసేలా పాఠశాల విద్యా కమిషనర్ ఆదేశాలివ్వడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులకు ఎన్సీటీఈ నిబంధనలు పాటించాలని గత సెప్టెంబర్ 29న హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల కారణంగా అన్ని క్యాడర్ల పదోన్నతులు నిలిపివేశారన్నారు. ఏ క్యాడర్ పదోన్నతులకు టెట్ అవసరమో ఎన్సీటీఈ నుంచి వివరణ తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు పలుమార్లు అభ్యర్థించిన మీదట ఫిబ్రవరి 14న విద్యాశాఖ కమిషనర